నేడు విద్యాదీవెన నిధులు విడుదల

చిత్తూరుఅర్బన్: 2021-22 విద్యా సంవత్సరానికి గానూ 4వ త్రైమాసికం విద్యా దీవెన పథకంను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 30న అన్నమయ్య జిల్లా మదనపల్లె నుండి లాంచనంగా ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ టి ఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, ఫార్మసీ, అన్ని డిగ్రీ లెవెల్ కోర్స్ లు అభ్యసిస్తున్న అర్హులైన ఎస్.సి, ఎస్.టి, బి.సి, ఈ బి సి, కాపు, మైనారిటీ, క్రిష్టియన్ విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన పథకం క్రింద పూర్తి ఫీజ్ రీయింబర్స్మెంట్ విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ కానున్నదని, చిత్తూరు జిల్లాకు సంబంధించి 42,037 మంది విద్యార్థులకు చెందిన 37,328 మంది తల్లుల ఖాతాలకు 23 కోట్ల 40 లక్షల 77వేల 144 రూపాయలు జమకానున్నదని తెలిపారు.

కష్టాల్లో సచివాలయాలు..!

- కనీసం కూర్చోడానికి కుర్చీలేవు
- నిధుల్లేక అల్లాడుతున్న వైనం
- సర్పంచులే దిక్కు

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

ఈ చిత్రం బైరెడ్డిపల్లిలోని ఆలప్పల్లి సచివాలయంలోనిది. వివిద ప్రభుత్వ పనులకు ఇది ఎంతో కీలకం. నిత్యం ఇక్కడికి ప్రజలు వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటూ ఉంటారు. అయితే కనీసం ఇక్కడ కూర్చునేందుకు కూర్చీలూ లేవు. సచివాలయాల ఏర్పాటప్పుడు సిద్ధం చేసిన సామగ్రిని వాడుతున్నారు. నాశిరకం వస్తువులు సరఫరా చేయడం వల్ల రెండేళ్లు కూడా నిలవకుండా పోయాయి. కొత్తవి కొనాలంటే గ్రామ సచివాలయాలకు నిధుల్లే కుండా పోయాయి. దీంతో ఇలా బొక్కలు పోయిన కుర్చీలనే వాడుకోవాల్సిన దుస్థితి నెలకుంది.



ఇది ఒక్క ఆలప్పల్లి గ్రామ సచివాలయానిదే కాదు.. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఇదే దుస్థితి. నిధుల్లేక గ్రామ, వార్డు సచివాలయాలన్నీ ఇలా నీరించి పోతున్నారు. సిబ్బంది చేతినుంచి వేసుకోవాల్సిన దుస్థితి నెలకుంటోంది. ప్రత్యేక పద్దు కేటాయిస్తామని కొన్ని నెలలుగా చెబుతున్నా ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో పంచాయతీల నుంచి సర్దుబాటు చేస్తున్నారు. ఆడిట్ అభ్యంతరాలు వస్తుండడంతో కార్యదర్శులకు తలనొప్పిగా మారుతోంది.

జిల్లాలో 420 దాకా గ్రామ సచివాలయాలున్నాయి. ఒక్కో సచివాయలంలో పని చేస్తున్న సిబ్బదికి జీతాలకు రూ.5 లక్షల దాక ఖర్చు అవుతోంది. ఇది పక్కన పెడితే ఫ్యాన్లు మరమ్మతు, బల్లలు, కుర్చీలు, కరెంటు బిల్లులు, గదులు, పరిసరప్రాంతాల శుభ్రత, తాగునీరు, తెల్లకాగితాలు, ప్రింటర్లు, కంప్యూటర్ల మరమ్మతులు రసాయనాల కొనుగోలుకు నెలకు రూ.5వేలకు పైగానే ఒక్కో సచివాలయానికి ఖర్చు అవుతోంది. వీటికి ఆయా సచివాలయాల్లో చిల్లిగవ్వ లేదు. కనీసం సచివాయలంలో ఉన్న సిబ్బందికి టీ ఖర్చులకూ డబ్బుల్లేని పరిస్థితి నెలకుంది. మూడు నెలలకు, ఐదు నెలలకుఒక సారి రూ.వెయ్యి మాత్రం ప్రభుత్వం వీటికి ఇస్తోంది. ఇవి ఏ మూలకీ చాలడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెద్ద పంచాయతీల్లో జనరల్ ఫండు నుంచి ఎలాగో ఒకలాగా సర్దుబాటు చేసుకుంటున్నారు. చిన్న పంచాయతీల్లో పరిస్థితి దయనీయంగా మారుతోంది. చిన్న దానికీ వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలపైన ఆధారపడాల్సి వస్తోంది. ఒకటి రెండు సార్లు అయితే ఇస్తారు. అన్ని సార్లూ ఎలా సాధ్యమవుతుందని వారు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఓటర్ల నమోదు...నిరంతర ప్రక్రియ

పరిశీలకులు ప్రద్యుమ్న

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్

ఓటరు నమోదు కార్యక్రమం ఒక నిరంతర ప్రక్రియని, రాజకీయ పార్టీలతో అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్వహించాలని చిత్తూరు, తిరుపతి, కడప, అన్నమయ్య జిల్లాల ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రద్యుమ్న పి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో విలేకరులతో ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఓటరు జాబితా సవరణలో రాజకీయ ప్రతినిధులతో సమావేశం కావాలని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల విషయంలో వారికి తగిన సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. ఇందులో అభ్యంతరాలను ఉంటే స్వీకరించి వాటికి ఎన్నికల చట్టాలను అనుసరించి పరిష్కారం చూపాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ఓటరు జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాను తయారు చేయడంలో నియమింపబడిన అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా తప్పులకు తావు లేకుండా భాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. రాజకీయ నాయకులు బూత్ లెవల్ లో ఏజెంట్ లను నియమించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యం లో ఎన్నికలు చాలా ప్రాముఖ్యమైన అంశమని, అధికారులు ఓటరు జాబితాను పకడ్బందీగా తయారు చేసుకోవడం ద్వారా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

ఓటర్ల నమోదుపై రాజకీయపార్టీల ప్రతినిధులు, అధికారులతో మాట్లాడుతున్న ప్రద్యుమ్న

3, 4 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్

. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి జిల్లాలో 10,888 అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని, అందులో ఫారం-6 కు సంబంధించి అధిక సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని, దీనిని త్వరగా పరిష్కరించాలని ప్రద్యుమ్న తెలిపారు. డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ కు వివరిస్తూ చిత్తూరు జిల్లా విస్తీర్ణం 6,859 చ. కి.మీ లు ఉందని, జిల్లాలో 31 మండలాలు, 822 రెవెన్యూ గ్రామాలు, 697 గ్రామ పంచాయతీలు, 07 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లా జనాభా 18.73 లక్షలని, ఇందులో 9.40 లక్షల మంది పురుషులు, 9.33 లక్షల మంది స్త్రీలు ఉన్నారని తెలిపారు. డిసెంబర్ 3, 4 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నామని, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేసేందుకు స్వీప్ ఆక్టివిటీని కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ 18,19 సంవత్సరాల వయసు ఉన్న యువకులు జిల్లాలో 40 వేల మందిపైన ఉంటే కేవలం 3వేల మంది ఓటు నమోదు చేసుకున్నారన్నారు. దీనిపై విస్తత ప్రచారం జరిపి అందర్నీ ఓటు నమోదు అయ్యే విధంగా అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పరదేశి, బిఎస్పి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, పుంగనూరు, నగరి, జి.డి నెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం ఈఆర్ఓ లు ప్రభాకర్ రెడ్డి, సుజన, భవాని, రేణుక, పర్వీన్, జి. రామకష్ణా రెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు

ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి : కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్ :

నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను వసూలు, మదింపు, సవరణలు, కొత్త అసెస్మెంట్ల గుర్తింపు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నగర కమిషనర్ డా. జె అరుణ నగరపాలక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం నగరపాలక కార్యాలయంలో రెవిన్యూ అంశాలపై సహాయ కమిషనర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అడ్మిన్ కార్యదర్శులు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత అందించిన అసెస్మెంట్ల జాబితాపై రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వార్డుల వారిగా తనిఖీ చేపట్టాలన్నారు. ఆస్తి పన్నులకు సంబంధించి హెచ్చుతగ్గులను గుర్తించి రెండు వారాల్లో పూర్తిస్థాయి నివేదిక అందించాలని అర్ఐలను ఆదేశించారు. ఇంకా పన్నులు వేయని నిర్మాణాలను గుర్తించి సత్వరం వాటికి పన్నులు విధించాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో పన్నుల మదింపులో తేడాలు ఉన్నట్లు గుర్తిస్తే క్రమశిక్షణ చర్యలు తీసు కుంటామన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆదాయపు పన్ను వసూళ్లు చేపట్టాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పన్నులపై చట్ట ప్రకారం చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ఐలు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లపై రెవిన్యూ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతున్న నగర కమిషనర్ అరుణ

మాలతీచందూర్ సాహిత్యామృతాన్ని పంచారు : ఓల్గా

ప్రజాశక్తి - గుడిపల్లి

ప్రముఖ రచయిత మాలతీచందూర్ సాహిత్యామృత్యాన్ని సాహితీప్రియులకు పంచారని స్త్రీవాద రచయిత్రి, ఉద్యమ నేత ఓల్గా అన్నారు. ద్రావిడ విశ్వ విద్యాలయం తెలుగుశాఖ ఆచార్య కె.శ్రీదేవి ఆధ్వర్యంలో 'మాలతి చందూర్ ధర్మనిధి ఉపన్యాసాల సదస్సు'ను ఎమినో సెమినార్ హాలులో మంగళవారం నిర్వహించారు. మాలతీచందూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఓల్గా కీలకోపన్యాసం చేస్తూ మాలతీచందూర్ నవలలు చదువుతుంటే ఓ చరిత్రను చదువుతున్నట్లు అనిపిస్తుందన్నారు. ఆమె రచనల్లో స్త్రీలపై జరిగే హింస ఎక్కువగా కనిపిస్తుందని, ఇంట్లో, బయట, చదువుకునే, ఉద్యోగం చేసే చోట పడే హింసను తన రచనల్లో తెలిపేవారన్నారు. స్త్రీ సంపాదనను వేడినీళ్లకు చల్లనీరులా మొదట చూశారని, ప్రస్తుతం స్త్రీల సంపాదన ఊహకు అందకుండా ఉందన్నారు. సంక్లిష్ట పరిస్థితుల్లో స్త్రీలు ఎలా నెగ్గుకురావాలన్నది ఆమె నవలల్లో కనిపిస్తుందన్నారు. స్త్రీల మనస్తత్వ చిత్రణ ఆమె నవలల్లో కనిపిస్తుందని, చందూర్ నవలలు చదివితే స్త్రీలకు ఒక శక్తి వస్తుందన్నారు.

ప్రస్తుత సామాజిక సమస్యల గురించి స్త్రీలు భయడపకుండా చర్చించుకోవాలన్నారు. పురుషులు సైతం స్త్రీలను అర్థం చేసుకుని వారికి అనుకూలమైన వాతావరణాన్ని కలిగించాలన్నారు. మనిషికి సౌందర్యమనేది అంతరంగం నుంచి రావాలని, బాహ్య సౌందర్యం ఇష్టపతామని, కానీ అసలు ప్రధానమైనది అంతః సౌందర్యమని మాలతీచందూర్ తన నవలల్లో నిరూపించారన్నారు. మొహాలు జ్ఞానంతో వెలగాలే కానీ, క్రీములతో కాదని అన్నారు. వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ సుప్రసిద్ధ రచయిత్రి మాలతీచందూర్ మూడు నాలుగు దశా బ్దాలుగా తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు అందించారన్నారు. మాలతీ చందూర్ ఓ గృహిణిగా ఉండి ఉంటే ఈరోజు ఇంతమంది ఇక్కడ చేరి మాలతీచందూర్ గురించి ఒక ధర్మనిధి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసి ఉండేవాళ్లం కాదన్నారు. మాలతీచందూర్ 1928 ప్రాంతం నూజివీడు ప్రాంతంలో జన్మించారని, ఆడపిల్లలు బడికి సైతం వెళ్లే పరిస్థితులు లేకున్నా ఆమె వాటిని పట్టించుకోకుండా 15 ఏళ్లకే ఆమె రచనలు ప్రారంభించారన్నారు. రెక్టార్ ఆచార్య టినురాధ, తులనాత్మక భాషా అధ్యయన పీఠాధ్యక్షులు ఆచార్య బి.శివకుమార్, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పిసి వెంకటేశ్వర్లు, స్త్రీవాద రచయిత్రి మందరపు హైమవతి, కడప యోగివేమన విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ టి.రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్కెటింగ్ భవనాలకు.. నిధులు మంజూరు చేయండి

చిత్తూరుఅర్బన్: ఓటర్ల నమోదు కార్యక్రమంపై రాజకీయ పార్టీలు, అధికారులతో సమీక్షా సమావేశానికి వచ్చిన మార్కెటింగ్ శాఖ కమిషనర్ పిఎస్ ప్రద్యుమ్నను చిత్తూరు మామిడి మార్కెట్ ఛైర్మన్ రాహుల్ రాజారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిత్తూరు మార్కెట్ కమిటీ సంబంధించి మంగసముద్రం వద్ద నిర్మిస్తున్న భవనాలకు నిధులను మంజూరు చేయాలని, చిత్తూరులోని రైతు బజార్ కు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే నిర్వహణ వ్యయం తగ్గుతుందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో మామిడి సీజన్ లోగా కార్యకలాపాలు నిర్వహించే విధంగా మంగసముద్రం వద్ద నిర్మిస్తున్న మార్కెట్ కమిటీ పనులను వేగవంతం చేసేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆ పనులను తొందరగా అయ్యేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

మార్కెటింగ్‌శాఖ కమిషనర్ ప్రద్యుమ్నను సన్మానిస్తున్న మామిడి మార్కెట్ కమిటి ఛైర్మన్ రాహుల్‌రాజారెడ్డి

భూ సేకరణ పరిహారం అంచనాలు పంపండి : జేసీ

వీడియో కాన్ఫెరెన్స్‌లో మాట్లాడుతున్న జేసి

చిత్తూరుఅర్బన్ : జిల్లాలో నిర్మించ తలపెట్టిన పలు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేసేందుకు పరిహారం అంచనాలను పంపాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. మంగళ వారం సాయంత్రం పలమనేరు అర్ డి ఓ రామకష్ణా రెడ్డి, చిత్తూరు అర్ డి ఓ రేణుక, తహశీల్దార్లు సదుము, సోమల, రొంపిచర్ల, పులిచర్ల, పుంగనూరు లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ వేగవంతంగా పరిహారం వరకు ప్రక్రియను ముగించాలని అన్నారు. నిర్ణయించిన మేరకు ప్రతిపాదనలు పంపాలన్నారు.

చిత్తూరు కార్పొరేషన్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు కార్పొరేషన్ ఉద్యోగులు, కార్మికుల నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పాటైంది. అధ్యక్షులుగా గోపాలకృష్ణవర్మ, గౌరవాధ్యక్షులు శివకుమార్, ఉపాధ్యక్షులుగా సురేష్‌కుమార్, కోదండం, ప్రధాన కార్యదర్శిగా తనూజ, సహాయ కార్యదర్శులుగా అమర్నాథ్‌రెడ్డి, రుక్మాంగడ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమామహేశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా బాబు, కమిటీ సభ్యులుగా గోవర్ధన్‌శెట్టి, చిన్నయ్య, లత, యశోద, రాజేష్‌కుమార్, యోగేశ్వర్, వెంకటేష్, ప్రవీణ్‌కుమార్, రిషిత, మునిచంద్ర, రమేష్, అరుణ్, ఖాదర్‌బాషా, వెంకటేష్, రవి, కుమార్, మహేశ్వర్, రూపేష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముదను మర్యాదపూర్వకంగా కలసి కార్పొరేషన్‌లో ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నగర మేయర్‌ను కలసిన నూతన కార్యవర్గం

నేడు విభిన్న ప్రతిభావంతులకు వైద్యశిబిరం

ప్రజాశక్తి-పలమనేరు : ప్రత్యేక అవసరాలు కలిగిన ప్రతిభావంతులకు పలమనేరులోని మండల విద్యావనరుల కేంద్రంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంఈవో లీలారాణి తెలిపారు. వికలాంగులకు ఉచిత ఉపకరణాల కోసం 18 సంవత్సరాలలోపు వయస్సున్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, పుంగనూరు బైరెడ్డిపల్లి, బంగారుపాళ్యం మండలాల్లోని ప్రత్యేక ప్రతిభావంతులు హాజరు కావాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు రెండు, కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ వెంట తీసుకురావాలని తెలిపారు.

- యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు

వేపంజేరి విద్యార్థులు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని వేపంజేరి ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు మురళీకష్ణ తెలిపారు. రామచంద్రాపురం మండలం కే కే వీపురం హైస్కూల్‌లో ఈనెల 26న జరిగిన జిల్లా స్థాయి రిథమిక్ యోగా పోటీల్లో అండర్-17 బాలురు విభాగంలో ఎన్.వంశీ యోగాలో ఎంపిక కాగా.. అండర్-14 విభాగంలో బాలబాలికల రిథమిక్ యోగాలో హర్షా రెడ్డి, కుమారి విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీల కు ఎంపికైనట్లు చెప్పారు. ముగ్గురు విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయుడు జయచంద్రలను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: యువత క్రీడల్లో రాణించాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మంగళవారం చిత్తూరు జిల్లా సీఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన బంగారుపాళ్యం మండలానికి చెందిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు గ్రామస్థాయి నుంచి క్రీడల్లో పాల్గొని ప్రతిభను చూపాలని.. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్‌రాజా, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలకు విభిన్న ప్రతిభావంతుల ఎంపిక

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రభుత్వం ఉచితంగా విభిన్న ప్రతిభావంతులకు అందించే ద్విచక్ర మోటారు వాహనాల కోసం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ కార్యాలయంలో ఎంపిక నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులను ఏడీ శ్రీనివాస్, ఆర్‌టీవో అధికారులు పరిశీలించారు. 270 మంది సర్టిఫికెట్లను పరిశీలించారు. జిల్లా సెలక్షన్ కమిటీ ఆమోదం మేరకు అర్హులను నిర్ణయించి మోటార్ ద్విచక్రవాహనాలను అందించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ లోకేష్ ప్రసాద్‌బాబు, అనిల్‌కుమార్. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.



- విభిన్న ప్రతిభావంతుల సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న ఏడీ శ్రీనివాస్

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం: ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

ప్రజాశక్తి-యాదమరి: ప్రజా సమస్యలకు సచివాలయ ఉద్యోగులు తక్షణ పరిష్కారం చూపాలని.. కార్యాలయంలో కూర్చుంటే సమస్యలు పరిష్కారం కావని.. ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు సూచించారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోనాపల్లి గ్రామంలో పర్యటించారు. అనంతరం మండలస్థాయి అధికారులు.. సచివాలయ సిబ్బంది .. వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సచివాలయ పరిధిలో పర్యటించడం లేదని.. వాలంటీర్లు తీసుకొచ్చిన సమస్యలకు పరిష్కారం చూపడం తప్ప క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదన్నారు. కార్యాలయాలకు పరిమితం కాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు వేయించాలని ప్రజలు ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే వెంటనే ఇంజినీరింగ్ అధికారులను అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పక్కాఇళ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు . నవరత్నాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ధనంజయ రెడ్డి, మండల అధ్యక్షుడు సురేష్ , ఉపాధ్యక్షులు హరినారాయణ రెడ్డి రవీంద్ర, మనోహర్ రెడ్డి, జెడ్పీటీసీ కోనాపల్లి మనోహర్ , సర్పంచులు రమేష్, జేకే రవి, తహసీల్దారు చిట్టిబాబు, మండల అభివద్ధి అధికారి శివరాజ్, ఎస్సై సుమన్, ఎంఈవో రుక్మిణి, ఏపీఎం కల్పలతారెడ్డి, ఏపీవో కవిత, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఏఈ గుర్రప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవీన్, పంచాయతీరాజ్ ఏఈ జయచంద్రారెడ్డి, ఏఈలు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో మరో 84 గ్రామాలకు డ్రోన్ సర్వే జరగాలి

-జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో మరో 70 గ్రామాలకు రీ సర్వే ఫిబ్రవరి 2023 లోపు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం సాయంత్రం రీ సర్వేకు సంబంధించి జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డ్రోన్ సర్వే 738 గ్రామాలలో పూర్తయిందని.. అందులో 204 ఓఆర్ఐలు రాగా.. ఇప్పటివరకు 134 గ్రామాలలో పూర్తయిందని.. మిగిలిన 70 గ్రామాలలో ఫిబ్రవరిలోపు పూర్తి చేయాలన్నారు. సరిహద్దు రాళ్లను నాటే ప్రక్రియ 17 గ్రామాల్లో జరుగుతోందన్నారు. ఓఆర్ఐలు వచ్చిన వెంటనే గ్రౌండ్ ట్రూతింగ్ నుంచి 100 రోజుల్లో కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు. డ్రోన్ సర్వే తర్వాత ప్రభుత్వ భూములు, గ్రామకంఠాలు గుర్తించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న సర్వే పనులను గురించి ప్రశ్నించి వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎన్.రాజశేఖర్, ఎస్‌డీసీ పర్వీన్, పలమనేరు ఆర్డీవో రామకష్ణారెడ్డి, చిత్తూరు, నగరి, కుప్పం ఆర్డీవోలు రేణుక, సజన, శివయ్య, డీటీ శివకుమార్, తహశీల్దార్లు, సర్వే, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చెంగల్రాయరెడ్డి మృతికి డిప్యూటీ సీఎం సంతాపం

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: మండలంలోని గంగమ్మ గుడి వద్ద మంగళవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని శెట్టివానత్తం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చెంగల్రాయరెడ్డి మతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, జడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గురువారెడ్డి, పార్టీ నాయకులు కుప్పయ్య, జనార్ధన్, మణి, సూరిరెడ్డి, డిసెంబర్ శెట్టి, హరిరెడ్డి, లోకనాథ్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి , సర్పంచులు ధనంజయులు, దాము, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- చెంగల్రాయరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

ఇంటింటా సర్వే నిర్వహించాలి

ప్రజాశక్తి-యాదమరి:

గ్రామాల్లో ఇంటింటా కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం సర్వే నిర్వహించాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వరదరాజులపల్లిలో సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో సర్వేకు ఆదేశించిందన్నారు. ఈ మధ్యకాలంలో మీజిల్స్ వ్యాధి బారిన ఐదేళ్లలోపు చిన్నారులు పడుతున్న నేపథ్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులను పరిశీలించి మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేసుకున్నారో లేదో నివేదికలు తయారు చేయాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ సౌందర్య, మహిళా ఆరోగ్య కార్యకర్త అపర్ణ, శిల్ప, ఆశా కార్యకర్త రూబీ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో అనితకు బంగారు పతకం

ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలోని తిరుమలరాజపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని అనిత జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కర్నూల్ జిల్లాలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టులో సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ పోటీల్లో మొదటి స్థానం కైవసం చేసుకుని గోల్డ్ మెడల్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. విద్యార్థిని అనితను కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సీఈవో వెంకటేష్, చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ జనార్ధన్ యాదవ్, పీడీ రమేష్ విద్యార్థిని అభినందించి జ్ఞాపిక అందించారు.

'ముఖ్యమంత్రి సభను విజయవంతం చేద్దాం'

ప్రజాశక్తి-సోమల: మదనపల్లె పట్టణంలో బుధవారం జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలిరావాలని జెడ్పీటీసీ సోమశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సదుం ఎంపీడీవో కార్యాలయ సమావేశపు గదిలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి సభకు మండలం నుంచి భారీగా తరలి రావాలని.. సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్షలు అవసరం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: జలుబు, దగ్గు మూడు రోజులకు పైగా ఉంటే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు చేసుకోవాలని తూగుండ్రం పీహెచ్‌సీ డాక్టర్ కొండారీ ప్రశాంత్ కోరారు. తూగుండ్రం పీహెచ్‌సీలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంచు వాతావరణం పెరుగుతున్నందున పిల్లలు, పెద్దల్లో ఆరోగ్యపరంగా ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. ఇంటి చుట్టుపక్కల మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమల నుంచి రక్షణ పొందాలన్నారు. ఉదయం మంచు తీవ్రత ఎక్కువగా ఉన్నందున కళ్లు, ముక్కు మినహా మిగతా శరీరమంతా కప్పేలా దుస్తులు ధరించాలని వివరించారు.

గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని.. దోమల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని సీహెచ్‌వో సావిత్రి సూచించారు. మంగళవారం మండలంలోని బెలుపల్లి పంచాయతీ పరిధిలోని బురిశెట్టిపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలోని పురవీధులలో పరిసర ప్రాంతాలను పరిశీలించి నిలకడగా ఉన్న టైర్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని.. కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ నాయకత్వంతోనే పార్టీకి బలం

ప్రజాశక్తి -ఎస్‌ఆర్‌పురం: ఎస్‌ఆర్‌పురం టీడీపీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్రంలో ఇదేమి ఖర్మ అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం కోఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర యాదవ్, రాబిన్ శర్మ సంస్థ నుంచి జగదీష్ నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలకు, బూత్ లెవెల్ కన్వీనర్లకు వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను.. ఆగడాలను ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉండాలంటే గ్రామాలలో నాయకత్వం బాగుండాలన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్‌నాయుడు, బాలాజీనాయుడు, దేవసుందరం, తిరుమలనాథ్, రమేష్ యాద వ్, గుండయ్య, ఆరు మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉన్నత ర్యాంకు సాధించడమే వర్సిటీ లక్ష్యం



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని త్వరలో జాతీయ స్థాయిలో అక్రిడిటేషన్ ఇచ్చే నాక్ కమిటీ పర్యటించనుందని.. ఆ కమిటీచే ఉన్నత ర్యాంక్ వర్సిటీకి సాధించి పెట్టడమే తన లక్ష్యమని వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి అన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం శాశ్వత, ఒప్పంద అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్వీయూలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప కులపతిగా ఆచార్య రాజారెడ్డి వచ్చిన తర్వాత వర్సిటీలో ఎన్నో అభివద్ధి కార్యక్రమాలకు నాంది పలికారని కొనియాడారు. వర్సిటీలోని బోధనేతర సిబ్బంది వేతనాలను పెంచడం, ఒప్పంద అధ్యాపకుల వేతనాలు పెంచడం, అసిస్టెంట్ ప్రొఫెసర్ల సీఏఎస్ ద్వారా ప్రమోట్ చేయడంలోనూ ఎంతో కషి చేశారన్నారు. కన్సల్టెంట్ అసోసియేషన్ కార్యదర్శి ఐ ఎస్ కిషోర్ మాట్లాడుతూ ఒప్పంద అధ్యాపకులకు ఆచార్య రాజారెడ్డి చేసిన సహాయం జీవితంలో మరువలేనిదన్నారు. అలాగే అకడమిక్ కన్సల్టెంట్ అనే పేరును మార్చి అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్ అనే డిసిగ్నేషన్ ఇవ్వాలని, జీవో నెంబర్ 11 అమలు చేయాలని, ఒప్పంద అధ్యాపకులకు 12 నెలల ఆర్డర్ ఇప్పించేలా తమకు సహాయం చేయాలని విన్నవించుకున్నారు. వర్సిటీ ఉప కులపతి ఆచార్య రాజారెడ్డి మాట్లాడుతూ దేవుడి దయతో.. తన చిరకాల మిత్రుడైన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహాయ సహకారాలతో వర్సిటీ ఉపకులపతి పదవి చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహాయ సహకారాలతో వర్సిటీని అభివద్ధి పథంలో నడిపించేందుకు కషి చేస్తున్నానని తెలిపారు. వర్సిటీని మరింత అభివద్ధి పథంలో నడిపించేందుకు బోధన, బోధనేతర సిబ్బంది, ఒప్పంద అధ్యాపకుల సహాయ సహకారాలు అవసరమన్నారు. ఉపకులపతి ఆచార్య కే రాజారెడ్డిని వర్సిటీలోని 58 విభాగాల శాశ్వత, తాత్కాలిక, ఒప్పంద అధ్యాపకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ కుల సచివులు ఆచార్య ఓఎండీ హుస్సేన్, పాలకమండలి సభ్యులు ఆచార్య భాస్కర్ రెడ్డి, ఆచార్య మాధవి, డాక్టర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసులు రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పద్మనాభం, వెంకటేశ్వర్లు, కిషోర్, ఆనంద్, ఏసీ వీరారెడ్డి, ఎస్. శివప్రసాద్, ప్రతాప్, కుమార్, అంజన్, వైవి రాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, వర్సిటీలోని మేనేజ్మెంట్, ఇంజినీరింగ్, సైన్స్, ఆర్ట్స్ కళాశాల శాశ్వత, తాత్కాలిక అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

మానవహక్కుల సంఘాల పేరుతో దోచుకుంటున్నారు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మానవ హక్కుల సంఘాల పేరుతో ప్రభుత్వ అధికారులు, డబ్బున్న వారి దగ్గరకు వెళ్లి అక్రమంగా దోచుకుంటున్నారని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ లక్ష్మీకాంత్ తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఆర్‌సి ద్వారా మానవ హక్కుల ప్రతినిధులుగా గుర్తింపు కార్డులు పొందిన తిరుపతి జిల్లా అధ్యక్షులు వప్పతోటి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు పి.చంద్రయ్య పలు అక్రమాలకు పాల్పడినట్లు నిజ నిర్ధారణ అవడంతో ఎన్‌హెచ్‌ఆర్సీ జాతీయ అధ్యక్షులు సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వారిని కౌన్సిల్ నుండి తొలగించడం జరిగిందన్నారు. ఇలా అధికారికంగా గుర్తింపు పొందని మానవహక్కుల సంఘాలు చాలా ఉన్నాయని, వీరు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు పారిశ్రామికవేత్తలను లక్ష్యంగా చేసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. ఇకపై ఎవరైనా మానవ హక్కుల సంఘాల పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, స్వప్రయోజనాలకు పూనుకుంటే ఎన్సీపీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకునేలా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జె.భవాని, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎం. రమేష్, సభ్యులు రాజులపాలెం రమేష్, చంద్రశేఖర్, సురేంద్ర కుమార్, రఘు, సుమన్, చలపతి, మునిరత్నం పాల్గొన్నారు

రానున్న ఎన్నికల్లో సురేంద్ర పోటీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రానున్న సాధారణ ఎన్నికల్లో బీసీల తరపున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుంట్రపాక సురేంద్రబాబు ముదిరాజును బరిలోకి దింపుతున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసరి శంకర్రావు ప్రకటించారు. శ్రీకాళహస్తి మండలం మిట్ట కండ్రిగ గ్రామంలో మంగళవారం బీసీల నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కుంట్రపాక సురేంద్రబాబును బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఆర్థిక బలహీన వర్గాలు పేరుతో ఆధిపత్య కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో పది శాతం రిజర్వేష న్లు కల్పించి 103వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఆమోదించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. తరతరాలుగా బీసీ వర్గాల ప్రజలు అణచివేతకు గురవుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని చెప్పుకుంటూ ఉండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేయడమే కానీ నిధులు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో బీసీ సంక్షేమ సంఘం తరపున రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తామని, శ్రీకాళహస్తి నుంచి సురేంద్రబాబును పోటీలో నిలపడం ఖాయమని స్పష్టం చేశారు. బీసీలందరూ ఐక్యంగా సురేంద్రబాబును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

పంట పొలాలపై ఏనుగుల దాడులు

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని మణేంద్రం, చింతకుప్పం గ్రామ శివార్లలోని పంట పొలాలపై ఏనుగులు దాడులు చేశాయి. మూడు ఏనుగుల గుంపు గ్రామ సమీపంలోని సుబ్రహ్మణ్యానికి చెందిన మొక్కజొన్న, మణేంద్రంలోని రఘుపతి చెందిన రాగి , రామయ్య గౌడ్ కు చెందిన కొబ్బరి చెట్టు పంటలను తిని తొక్కి, నాశనం చేశాయి. వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేశాయి. అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు గ్రామాల వైపు రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నష్టమైన పంటకు పరిహారం అందివ్వాలని బాధిత రైతుల కోరుతున్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-యాదమరి: స్వయం సహాయక సంఘంలోని ప్రతి ఒక్క సభ్యురాలు ఆర్థికంగా, సామాజికంగా, వ్యాపారవేత్తలుగా, అంచలంచెలుగా అభివద్ధి చెందాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ డీకే తులసి అన్నారు. మంగళవారం యాదమరి మండల మహిళా సమైక్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మండల పరిధిలోని స్వయం సహాయక గ్రూపుల్లో తీసుకున్న పొదుపు రుణాలు, వీవో, శ్రీనిధి, సీఐఎఫ్ రుణాల రికవరీను అడిగి తెలుసుకున్నారు.రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ప్రతి సంఘంలో ఇద్దరు సభ్యులను వ్యాపార వేత్తలుగా ఉండే వారిని గుర్తించాలన్నారు. సమావేశంలో డీపీఎం వెంకటేష్, ఏపీఎం కల్పలతా రెడ్డి, సీసీలు, సంఘమిత్రలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నాయకురాలికి నోటీసులు

ప్రజాశక్తి-యాదమరి: యూటీఎఫ్ టీచర్స్ యూనియన్ జిల్లా మహిళా కార్యదర్శి రెహానాకు యాదమరి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న రెహానాకు యాదమరి పోలీసులు నోటీసులు అందించి విజయవాడ సభకు వెళ్లరాదని.. నిబంధనలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.

టీడీపీతోనే రాయలసీమ అభివృద్ధి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి, రేణిగుంట: వెనుకబడ్డ రాయలసీమ అభివద్ధి టీడీపీతోనే సాధ్యమని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు.

రేణిగుంటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో మంగళవారం రాయలసీమ స్థాయి టీడీపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాయలసీమలో ఒక్క అభివద్ధి పని చేపట్టలేదని..తెలుగుదేశం హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనులు ఆపేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాయలసీమకు కనీసం ఒక్క పరిశ్రమైనా వచ్చిందా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒక్క శ్రీకాళహస్తి నియోజకవర్గానికే 38 పరిశ్రమలు వచ్చాయని గుర్తుచేశారు. రాయలసీమ ప్రజలు టీడీపీకి అండగా నిలవాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమలోని ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం మూడున్నర ఏళ్లలో వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల సంతాపం

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరులోని గుడియాత్తం రోడ్డు మునిపాపన్న వీధికి చెందిన టీడీపీ నాయకులు రమేష్ తల్లి లక్ష్మీకాంతమ్మ మతికి స్థానిక టీడీపీ నాయకులు తమ సంతాపాన్ని తెలిపారు. మంగళవారం ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు ఆర్.వి. బాలాజీ, బ్రహ్మయ్య, ఖాజాపీర్, కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, గ్యాస్ నాగరాజ్, మదన్, కోటేశ్వర్, లోకేష్ ఆచారి, శ్రీనివాసులు, రహీం, నదీం పాల్గొన్నారు.

63 మందికి కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-పులిచెర్ల: మండలంలోని ఎల్లంకి వారిపల్లిలో మంగళవారం పీలేరు భాస్కర్ నేత్రాలయ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 63 మందికి కంటి వైద్య సేవలు అందించారు. ఆసుపత్రి వైద్యులు షౌకత్ అలీబాషా మాట్లాడుతూ కంటిచూపు సమస్యలపై ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీబాబు, వైద్య సిబ్బంది మాధురి, సోని, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్య కర్తలు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం ఎస్సీ బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు సర్పంచ్ ఉషారాణి ఆధ్వర్యంలో దుప్పట్లు, కార్పెట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సౌకర్యాలు కల్పిస్తోందని.. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదివాలని కోరారు. వార్డెన్ మహేశ్వరి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి-సోమల: నంజంపేట ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శించారు. ప్రదర్శనలను తల్లిదండ్రులు ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ మాట్లాడుతూ విద్యార్థులకు, నేటి సమాజానికి సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ముస్లింల అభివద్ధికి సహకరించాలని మండల ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఫిరోజ్ అహ్మద్ అన్నారు. తిరుపతి జిల్లా బోర్డ్ ఛైర్మన్ షేక్ సిరాజ్‌బాషాను మంగళవారం తిరుపతిలో కలసి విన్నవిం చారు. ఈ సందర్భంగా ముస్లిం సభ్యులు మాట్లాడుతూ బంగారుపాలెం మండల కేంద్రంలో ముస్లింలు అధికంగా ఉన్నారని.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో షాదీమహల్‌కు స్థలం కేటాయించారని.. నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు సిఫార్సు చేయాలన్నారు. ముస్లిం నాయకుడు హిద్దు, ముస్లిం జేఏసీ కోశాధికారి షంషీర్, రాజ్‌బాషా, అబ్దుల్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కూలీకి గాయాలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: భవన నిర్మాణ పనులు చేస్తుండగా కూలీ బోయకొండప్ప విద్యుదాఘాతానికి గురయ్యాడు. పెద్దపంజాణి మండలానికి చెందిన బోయకొండప్ప బైరెడ్డిపల్లి మండలంలోని వెంగమారిపల్లి గ్రామంలో అత్తగారి ఇంటి వద్ద ఉండి కూలీ పనులు చేసుకొని భార్య బిడ్డలను పోషించుకుంటున్నాడు. మంగళవారం బైరెడ్డిపల్లిలోని భవన నిర్మాణ పనులకు వెళ్లాడు. ఇంటిపైన విద్యుత్తు తీగలు చూసుకోకపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన కూలీలు గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం పలమనేరు ఆసుపత్రికి తరలించారు.

ఏలుమలై మృతిపై డీఎస్పీ విచారణ

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండలం లోని పెద్దూరు గ్రామానికి చెందిన ఏలుమలై అనుమానాస్పద స్థితిలో మతి చెందడంతో ఆయన భార్య ఫిర్యాదు మేరకు పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎస్.గొల్లపల్లి, ఎకో టూరిజం, మతదేహం దొరికిన పరిసర ప్రాంతాలను పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట రామకుప్పం ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఉన్నారు.

ద్విచక్ర వాహనాల వేలంతో రూ.3.99 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా సారా తరలిస్తూ పట్టుబడిన ద్విచక్రవాహనాల వేలంలో రూ.3,99,600 ఆదాయం వచ్చినట్లు ఏఈఎస్ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. మంగళవారం ఎక్సైజ్ కార్యాలయం ఆవరణంలో వాహనాలను వేలం వేశారు. ఈ సందర్భంగా ఏఈఎస్ మాట్లాడుతూ కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం, శ్రీరంగరాజపురం, కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాల్లో అక్రమంగా సారా తరలిస్తూ ఎక్సైజ్ అధికారుల దాడుల్లో పట్టుబడిన 45 వాహనాలను వేలం వేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అక్రమ సారా తయారీలు, అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిసిన వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి అక్రమ వ్యాపారాలకు అడ్డు కట్ట వేయడానికి కషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీ.ఐ నాగరాజు, ఎస్.ఎలు జయశంకర్, భాస్కర్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి-కార్వేటినగరం: వేరుశనగ రైతులు విత్తన శుద్ధి చేయడంతో తెగుల్ల నివారణ సాధ్యమవుతుందని.. జిల్లా రీసోర్స్ సెంటర్(డీఆర్సీ) ఏవో ప్రసన్నలక్ష్మి అన్నారు. జిల్లా వనరుల కేంద్రం (ఆత్మ) సౌజన్యంతో మంగళవారం రాజులకండ్రిగ దళితవాడలో రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంటల సాగులో రైతులు సస్యరక్షణ తప్పక పాటించినప్పుడే నాణ్యమైన దిగుబడి సాధ్యమన్నారు. కార్వేటినగరం ఏవో మాట్లాడుతూ పశువుల ఎరువు, పచ్చరొట్ట పంటలకు వాడటంతో సేంద్రియ పదార్థం పెరిగి భూమి సారవంతంగా మారుతుందని తెలిపారు. అలాగే పంట నాణ్యత పెరుగుతుందన్నారు. అనంతరం గ్రామ సమీపంలో ఓ రైతు సాగు చేసిన బొప్పాయి పంటను పరిశీలించి అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన పద్ధతులను రైతుకు వివరించారు. కార్యక్రమంలో ఏఈవో గాయత్రి, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సదుంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు

ప్రజాశక్తి-సోమల: సదుం మండలంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో 32 మందిని అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తులుగా గుర్తించి పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఐదుగురికి వ్యాధి నిర్ధారణ కావడంతో వారికి ఉచితంగా మందులు.. మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పారా మెడికల్ అధికారి దేవదాస్ తెలిపారు. మంగళవారం సదుం ఆరోగ్య కేంద్రంలో ఆయన కుష్టు వ్యాధి నిర్ధారణ కోసం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం కుష్టు వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి రోగాన్ని నయం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకొని వైద్యులు సూచించిన మేరకు మాత్రలు వాడాలన్నారు. వైద్యాధికారులు గిరీషా, చరణ్, ఆరోగ్య పర్య వేక్షక సిబ్బంది ఉదయ భాస్కర్, నీలకంఠం, భాగ్యలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ అధికారులు రషీద్, దీప, శ్రావణి ,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సోదరభావం కలిగి ఉండాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకైనా స్వతంత్ర భారతంలో ప్రతి ఒక్కరూ సోదర భావం కలిగి ఉండాలని పాస్టర్ ప్రేమ సుందరం అన్నారు. అనంతపురం జిల్లా, తాడిపత్రి గ్రామములో ఇటీవల క్రైస్తవ మత గ్రంథం బైబుల్ ని కొందరు మతోన్మాద వ్యక్తులు తగలపెట్టడం చాలా బాధాకరం అని పాస్టర్లు మంగళవారం తమ ఆవేదనను వ్యక్తంచేశారు. మతాలమధ్య చిచ్చు రాజకీయంగా లబ్ది పొందాలనుకుంటున్న మతోన్మాదుల ఆటలు కట్టి పెట్టే రోజులు త్వరలోనే ఉన్నాయని హెచ్చరించారు. మసీదు ముతవల్లి షేక్.ఇస్మాయిల్, పాస్టర్ శ్యాంపాల్, పాస్టర్ ఆనంద్ బాబు, జైభీమ్ ప్రజాసంరక్షణ సమితి శ్రీకాళహస్తి పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. పవన్ రాయల్, జైభీమ్ ప్రజాసంరక్షణ తొట్టంబేడు మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR
I.A. NO. 1901/2021
O.S. NO. 407/2021

Between:
G. Pavana Kumar ... Plaintiff
And:
K. Prakhash Reddy ... Defendant

NOTICE TO THE RESPONDENT BY WAY OF PAPER PUBLICATION

To
K. Prakhash Reddy S/o. K. Munaswamy Reddy
Residing at Morava Village, Thirumalaiahpalli Post, Vedurukuppam Mandal, Chittoor District, Andhra Pradesh.

Please take notice that the above suit filed against the defendants, for specific performance of Contract over the plaint schedule property, by the Plaintiff and also filed a petition in I.A.No. 1901/2021 for temporary injunction same is posted to 20-01-2023, for your appearance. If you have got any objections you may appear before the Hon'ble Principal Junior Civil Judge Court, Puttur at 10.30 A.M. on 20-01-2023, either in person (or) through an Advocate and file your objections, if you fail to appear on that day, the matter will be decided exparte.

Sri Gali Ramesh, B.Com., B.L.,
Smt. D.C. Prema, LL.M.,
Sri N. Nadhamuni, LL.B.,
Kum S. Nadiya, B.Com., LL.B.,
Sri P. Lakshmi Narayana, B.A., B.L.,
Advocates, Puttur.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR
O.S. NO. 407/2021

Between:
G. Pavana Kumar ... Plaintiff
And:
K. Prakhash Reddy ... Defendant

SUIT SUMMON TO THE DEFENDANT BY WAY OF PAPER PUBLICATION

To
K. Prakhash Reddy S/o. K. Munaswamy Reddy
Residing at Morava Village, Thirumalaiahpalli Post, Vedurukuppam Mandal, Chittoor District, Andhra Pradesh.

Please take summons that the above suit filed against the Defendants, for specific performance of Contract over the plaint schedule property, by the Plaintiff same is posted to 20-01-2023, for your appearance. If you have got any objections you may appear before the above said Court at 10.30 A.M. on 20-01-2023, either in person (or) through an Advocate and file your objections, if you fail to appear on that day, the matter will be decided exparte.

Sri Gali Ramesh, B.Com., B.L.,
Smt. D.C. Prema, LL.M.,
Sri N. Nadhamuni, LL.B.,
Kum S. Nadiya, B.Com., LL.B.,
Sri P. Lakshmi Narayana, B.A., B.L.,
Advocates, Puttur.

శ్రీ పాకాల జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 51/2021

కె. గోపాల్ ... వాది

కె. రాజన్న తండ్రి రామకృష్ణయ్య
ఆర్. కురవపల్లె (గ్రామం), మతుకువారిపల్లె (పోస్టు), పులిచెర్ల మండలం, చిత్తూరు జిల్లా.
... ప్రతివాది

ప్రతివాదికి నోటీసు

ప్రతివాదికి ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా, వాది మీపై దావా వేసియున్నారు. పై కేసు నందు మీ యొక్క హాజరుకు గాను వాయిదా 13.12.2022న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు హాజరు కలదు. మీరు హాజరు కాని పక్షమున తీర్పు మీ మీద వ్యతిరేకముగా రాబడును అని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఎస్.ఎన్.యం. సలీమ్
న్యాయవాది, పాకాల
సెల్: 9441075055.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.115 of 2022
Arb. Case No.101 of 2021

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byitsAuthorised signatory and G.P.A. Holder B. Prakash ... Decree Holder
And:
B. ChittiBabu and another ... Judgment Debtors

PUBLICATION NOTICE TO THE 1st J.Dr.

TO
1. B. ChittiBabu, S/o Bhaskar Reddy, Hindu, aged about 40 years, residing at D.No.6-12, PaireddyPalli Village, Nandhaloor Post, G.D. Nellore Mandal, Chittoor District.
Sir,

Please take notice that the above Execution petition filed by the Decree-holder have made an application to this court for execution of decree in the above matter by arrest and imprisonment of your person, you are hereby required to appear before this Court on 08-12-2022 to show cause why you should not be committed to the civil prison in execution of the said decree.

Please attend before the above said court on **08-12-2022 at 10.30 a.m**. and file your objections if any on the said date either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Court)
M. SURESH SINGH
Advocate, Chittoor.

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No. 119 of 2022
Arb. Case No. 99 of 2021

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. By its Authorised signatory and G.P.A. Holder B. Prakash. ... Decree Holder
And:
T. Dhakshina Murthy and another ... Judgment Debtors

PUBLICATION NOTICE TO THE 2ND J.Dr.

To
J.Dr.2- M. Damodhar Reddy, S/o Raja Reddy, Hindu, aged about 44 years, residing at D.No.2-157/1, Obanapalli Village, Mangasamudram, Chittoor Mandal& District.
Sir,

Please take notice that the above Execution petition filed by the Decree-holder have made an application to this court for execution of decree in the above matter by arrest and imprisonment of your person, you are hereby required to appear before this Court on 15-12-2022 to show cause why you should not be committed to the civil prison in execution of the said decree.

Please attend before the above said court on **15-12-2022 at 10.30 a.m**. and file your objections if any on the said date either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Court)
M. SURESH SINGH
Advocate, Chittoor.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.114 of 2022
Arb. Case No.100 of 2021

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byitsAuthorised signatory and G.P.A. Holder B. Prakash ... Decree Holder
And:
B. ChittiBabu and another ... Judgment Debtors

PUBLICATION NOTICE TO THE 1st J.Dr.

J.Dr. No.1. B. ChittiBabu, S/o Bhaskar Reddy, residing at D.No.6-12, PaireddyPalli Village, Nandhaoor Post, G.D. Nellore Mandal, Chittoor District.
Sir,

Please take notice that the above Execution petition filed by the Decree-holder have made an application to this court for execution of decree in the above matter by arrest and imprisonment of your person, you are hereby required to appear before this Court on 08-12-2022 to show cause why you should not be committed to the civil prison in execution of the said decree.

Please attend before the above said court on **08-12-2022 at 10.30 a.m**. and file your objections if any on the said date either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Court)
M. SURESH SINGH
Advocate, Chittoor.

IN THE COURT OF THE 1X ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No. 144 of 2021
Arb. Case No. 527 of 2020

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Palamaner, rep. By its Authorised signatory and G.P.A. Holder A.Sambasivarao ... Decree Holder
And:
V. Murali and another ... Judgment Debtors

PUBLICATION NOTICE TO THE 1st J.Dr.

To
J.Dr.1- V.Murali, S/o Venkatramaiah , residing at D.No.25-694, Near Sai Medha English Medium School, Rangapuram, Palamaner (Mandal), Chittoor District.
Sir,

Please take notice that the above Execution petition filed by the Decree-holder have made an application to this court for execution of decree in the above matter by arrest and imprisonment of your person, you are hereby required to appear before this Court on 06-12-2022 to show cause why you should not be committed to the civil prison in execution of the said decree.

Please attend before the above said court on **06-12-2022 at 10.30 a.m**. and file your objections if any on the said date either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Court)
G. Sambasivudu
Advocate, Chittoor.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PALAMANER
O.S. No. 8 of 2021

Between :
P. Umesh @ P. Umasankar ... Plaintiff
And :
P. Harsha @ P. Harshavardhan Reddy ... Defendant

NOTICE

To, **Defendant**
Sri. P. Harshavardhan Reddy, S/o. P. Ramathirupathi Reddy, Managing director of H2 Apparels, Pvt. Ltd., D.No. 1-325, APIIC, Industrial Park, Gandrajupalle and Post, Gangavaram Mandal, Chittoor Dist.

Whereas the above suit filed by the plaintiff against you for recovery of the suit amount of Rs. 22,00,166/- with further interest and costs is posted to 08.12.2022 for your notice. If you have any abjection, you can file the same in person or through your counsel on 08.12.2022 at 10.30 AM in the above case before this Hon'ble court, failing which the matter will be decided in your absence.

Sd/- P. PARAMASIVAPPA,
ADVOCATE FOR PLAINTIFF.

IN THE COURT OF THE DISTRICT JUDGE (M.A.C.T) ANANTAPUR.
M.V.O.P.NO 159/2022.

Between:
Aresi Nagaveni & others **...petitioners**
And
P.Venkatesh & 2 Others **....Respondents**

NOTICE TO THE RESPONDENT No. 2

B.Chandra Naik s/o Bapu Naik major r/o D.no.1/152 Chukkalathanda Nakkladinne Madanapalle, Chittor Dist .
(Owner of the Vehicle no AP15-AQ-5599)

Please take notice that the Petitioners have filed the above case for claiming compensation against you and others and the same is posted to 14-12-2022 for your appearance and you are directed to appear before this Honble court on 14-12-2022 at 10-30 A.M., in person or through an advocate without fail, otherwise the matter will be decided set exparte.

(By Order of The Court)

Hearing Date: 14 - 12 - 2022
P.RAVINDRANATHA REDDY
Advocate for the petitioners.
Ananthapuramu.
Cell:9441074100